



# కరపత్రం

SINCE 2014

శనివారం అక్టోబర్ 19 2024 సంపుటి :0 సంచిక : 11 - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ పేజీలు: 4


## సుప్రీం చరిత్రలో మరో కొత్త అధ్యాయం



### కేసుల విచారణ లైవ్ స్ట్రీమింగ్‌కు యత్నం

### ప్రత్యేక యాప్ ద్వారా వీక్షించేలా ఏర్పాట్లు

సుప్రీంకోర్టు చరిత్రలో మరో కొత్త అధ్యాయం మొదలు కానుంది. ఇకపై సుప్రీంలో జరిగే అన్ని కేసుల విచారణను లైవ్ స్ట్రీమింగ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం రూపొందించిన యాప్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ క్రమంలో లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి తీసుకురానున్నారు.

2లో

## జానీ మాస్టార్ మంచి వాడు

### అతను ఎలాంటి తప్పు చేయడు

### అనీ మాస్టర్ ఆసక్తికర వ్యాఖ్యలు





జానీ మాస్టార్ మంచివాడని మరో లేడీ కొరియో గ్రాఫర్ అనీ మాస్టర్ కితాబునిచ్చారు. అతను నిర్దోషి అని తేలితే పరిస్థితి ఏంటని కూడా ప్రశ్నించారు. తనకు తెలిసి జానీ ఎలాంటి తప్పు చేసే మనిషి కాదన్నారు.

2లో

## 4జి/5జి సేవలతో మార్కెట్లోకి బి.ఎస్.ఎన్.ఎల్

కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి మేడ్చల్ నియోజక వర్గం.

బి.ఎస్.ఎన్.ఎల్ త్వరలో 4జి/5జి సేవలతో మార్కెట్లోకి రానున్నది. ప్రైవేటు సెల్ ఫోన్ ఆపరేటర్లకు ధీటుగా తన సేవలతో మార్కెట్ లీడర్ గా అవతరించాలని కేంద్ర ప్రభుత్వ సంకల్పాన్ని నిజం చెయ్యబోతున్నది.

### రిలయన్స్, ఎయిర్‌టెల్‌కు బీఎస్ఎన్ఎల్ మాస్టర్ స్ట్రోక్

రిలయన్స్, జియో, భారతీ ఎయిర్‌టెల్ కు ప్రభుత్వరంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ మరోమారు మాస్టర్ స్ట్రోక్ ఇచ్చింది. గ్లోబల్ శాటిలైట్ కమ్యూనికేషన్ సంస్థ 'వియాసత్'తో కలిసి 'డైరెక్ట్ టు డివైజ్ (డీటుడీ) సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు ట్రయల్స్ కూడా పూర్తిచేసుకుంది. ఆండ్రాయిడ్, ఐవోఎస్ యూజర్లు ఇద్దరికీ ఇది అందుబాటులోకి రానుంది. అంతేకాదు, స్మార్ట్ వాచ్‌తోపాటు మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇతర స్మార్ట్ డివైజ్‌లకు కూడా ఇది సపోర్ట్ చేస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర సేవలను అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతోనే ఈ సాంకేతికతను అందుబాటులోకి తీసుకొచ్చింది.

2లో

## స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం ప్రకటించింది.

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం ప్రకటించింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి రూ.100 కోట్ల చెక్కును అందజేశారు. సీఎస్ శాంతి కుమారి, దానకిశ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



యువతకు నైపుణ్యాలు నేర్పించేలా రంగారెడ్డి జిల్లాలో ముచ్చర్లలోని బేగరికంచెలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఈ వర్సిటీకి శంకుస్థాపన చేశారు. 17 రకాల కోర్సుల్లో యువతకు శిక్షణ ఇచ్చి ప్రైవేటు సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఏటా లక్షమందికి శిక్షణ ఇచ్చేలా రాబోయే కాలంలో ఈ వర్సిటీని విస్తరించనున్నారు. బేగరికంచెలో సొంత భవనం పూర్తయ్యే వరకు గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా భవనంలో వర్సిటీ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ఈ ఏడాది నుంచే ప్రవేశాలు కల్పించే ఉద్దేశంతో ఇప్పటికే దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. నవంబరు 4వ తేదీ నుంచి స్కిల్ యూనివర్సిటీలో కోర్సులు ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతానికి ప్రాధాన్యం ఉన్న ఆరు కోర్సులతో మొదలు పెట్టి క్రమంగా కోర్సులను పెంచనున్నారు. ఈ వర్సిటీకి ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్‌మహీంద్రా ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

## రూ.25వేల కోట్లతో మూసీ ప్రక్షాళన చేయవచ్చు: కేటీఆర్

హైదరాబాద్: రూ.25వేల కోట్లతో మూసీ ప్రక్షాళన చేయవచ్చని, మూసీ సుందరీకరణకు రూ.1.50లక్షల కోట్లు



2లో

ఎందుకని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. పేదల ఇళ్ల జోలికి వెళ్లకుండానే మూసీని ప్రక్షాళన చేయవచ్చన్న ఆయన .. గత ప్రభుత్వాలు మూసీని మురికి కూపంలా మార్చాయన్నారు. 31 ఎస్టీపీలు పూర్తయితే మూసీలో స్వచ్ఛమైన నీరు ప్రవహిస్తుందని.. ఎస్ఎన్‌డీపీని ప్రారంభించడం వల్లే మురికినీరు నిల్వ ఉండటం లేదన్నారు. మూసీ ప్రక్షాళనపై తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన కేటీఆర్.. మళ్లీ తమ ప్రభుత్వం వచ్చి ఉంటే రెండో దశ ఎస్ఎన్‌డీపీని ప్రారంభించేవాళ్లమన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రెండో దశ ఎస్ఎన్‌డీపీ

## ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై భారం

### సిపిఎం ఆధ్వర్యంలో మైలవరంలో ర్యాలీ



ట్రూ అప్ చార్జీలపేరుతో రూ.8, 114 వేల కోట్ల భారాన్ని ప్రజలపై మోపద్దని సిపిఎం పార్టీ మైలవరం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మైలవరం పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆంజనేయులు, కోట కళ్యాణ్ లు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపాలని చూస్తున్నారని, గతంలో కూడా టిడిపి అధికారంలో ఉన్న సమయంలో కరెంట్ చార్జీలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని మరల ఈ ప్రభుత్వానికి తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, మండల కమిటీ సభ్యులు రావూరి రమేష్ బాబు, సిహెచ్ సుబ్బారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లంక వెంకటేశ్వరరావు, మంద స్వామి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మూసీపై సీఎం రేవంత్ వ్యాఖ్యలు అర్థరహితం

### చర్చకు తాము సిద్ధంగా ఉన్నామన్న హరీష్ రావు

### మల్లన్నసాగర్ బాధితులకు మంచి ప్యాకేజీ ఇచ్చామని వెల్లడి



మూసీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. 'రేవంత్ రెడ్డి సవాలుకు సిద్ధం. రేపు రమ్మంటావా.. ఎల్లుండి రమ్మంటావా. సెక్యూరిటీ లేకుండా వస్తా అన్నావ్. పోదాం పదా. డేట్, టైం మీరే చెప్పండి, కారు డ్రైవింగ్ చేసుకుంటూ ఇద్దరమే పోదాం. లేదంటే రేపు ఉదయం 9 గంటలకు నేను సిద్ధం. ముందు మూసీ నిర్వాసితుల వద్దకు, ఆ తర్వాత ఆర్అండ్ఆర్ కాలని, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ కట్ట మీదకు పోదాం అక్కడే కూర్చొని మాట్లాడుదాం' అంటూ మాజీ మంత్రి సవాల్ విసిరారు. 2013 చట్టానికి మించిన ప్రయోజనాలు మల్లన్న సాగర్ ప్రజలకు ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ అని చెప్పుకొచ్చారు. పేదల ఇళ్ళను కూల్చటాన్ని మాత్రమే బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి సీఎం మాటలతో అబద్ధం కూడా ఆశ్చర్యపోయిందన్నారు. ప్రజల దృష్టిని మరల్చడం కోసమే సీఎం రేవంత్ మూసీ అంశాన్ని తీసుకొచ్చారన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చటంలో కాంగ్రెస్ చతికిలపడిందని విమర్శించారు. నదీ జలాల శుద్ధితో మూసీ నది పునర్జీవ పక్రియ మొదలు పెట్టాలన్నారు. మొదట మూసీ నదిలో వ్యర్థాలు వచ్చి చేరకుండా అడ్డుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చారని మండిపడ్డారు. మూసీలో గోదావరి నీళ్ళను కలపటానికి డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు. గుజరాత్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా రాలేదన్నారు.

పేజి 2లో

## మాజీ మంత్రి బంధువులపై కేసు



2లో

మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో నమోదు బిల్డింగ్ ఆక్రమించారని వ్యక్తి ఫిర్యాదు

## ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే మూసీపై భారాస విష ప్రచారం: ఎంపీ చామల



2లో

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే మూసీపై భారాస విష ప్రచారం చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి విమర్శించారు.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
శనివారం అక్టోబర్ 19 2024

# మూసీపై సీఎం రేవంత్ వ్యాఖ్యలు అర్థరహితం

మొదటిపేజీ తరువాయి

మూసీ సుందరీకరణ ప్రాజెక్టు అంశంపై తెలంగాణ ముఖ్యమంత్రి కీలక కామెంట్స్ చేశారు. తెలంగాణ భవిష్యత్‌ను నిర్దేశిరచే ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టిందన్నారు. 33 బృందాలు మూసీ పరివాహకంపై అధ్యయనం చేశాయని సీఎం తెలిపారు. మూసీ పరివాహకంలో నివసిస్తున్న వారు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారని.. అలాంటి వారికి మెరుగైన జీవితం అందించాలని భావిస్తున్నామన్నారు. విషవలయం లో పేదలు ఉండాలనేది కొందరి ఆలోచన అంటూ విపక్షాలపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు సీఎం రేవంత్. భూగరిష్ట పరిమితి చట్టాన్ని వ్యతిరేకించిన వర్గం కూడా దేశంలో ఉండేదన్నారు. పేదలు ఎప్పుడూ పేదలుగానే ఉండాలని దొరలు, భూస్వాములు భావిస్తారన్నారు. కొందరు ప్రజా ప్రతినిధులు, అధికారులు రాష్ట్రాన్ని దోచుకున్నారని సీఎం ఆరోపించారు. తాము చేపడుతున్నది మూసీ సుందరీకరణ కాదని.. మూసీ నది పునరుజ్జీవన కార్యక్రమం అని చెప్పారాయన. కొందరి మెదడులో మూసీలో ఉన్న మురికి కంటే.. ఎక్కువ విషం నింపుకున్నారంటూ విపక్ష నేతలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. విషపూరిత ఆలోచనలతోనే మూసీ ప్రాజెక్ట్‌పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఇదే సమయంలో ప్రతిపక్షాలకు సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ, కిష్టాపూర్ ఎక్కడికైనా.. సెక్యూరిటీ లేకుండా తానువ స్తానని అన్నారు. విపక్ష నేతలు కూడా రావాలని సవాల్ విసిరారు. అక్కడ రచ్చబండ కార్యక్రమాన్ని

## సుప్రీం చరిత్రలో మరో కొత్త అధ్యాయం

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే అంటే సరిగ్గా రెండేళ్ల క్రితం రాజ్యాంగ ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభమైంది. యూట్యూబ్ వేదికగా వాటిని ప్రసారం చేస్తున్నారు. ప్రత్యక్ష ప్రసారంలో తొలి విచారణ 'సేన లబ సేన' కేసుపై జరిగింది. మహారాష్ట్ర శివసేన పార్టీలో శిందే వర్గం తిరుగుబాటు, ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడం వంటి పరిణామాలపై సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. అసలైన శివసేన తమదేనంటూ ఠాక్రే, శిందే వర్గాల మధ్య పోరు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది. కేసుల విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయడానికి అనుకూలంగా సుప్రీంకోర్టు 2018లోనే నిర్ణయం తీసుకున్నప్పటికీ.. ఆచరణలోకి రాలేదు. అయితే, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్.వి.రమణ పదవీ విరమణ రోజు.. ఆయన నేతృత్వంలోని ధర్మాసనం కార్యకలాపాలను దేశ ప్రజలంతా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. సుప్రీంకోర్టు కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయడం అదే తొలిసారి. ఆ తర్వాత రాజ్యాంగ ధర్మాసనం విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయాలని రెండేళ్ల క్రితం నిర్ణయం తీసుకున్నారు. ఈ చారిత్రక నిర్ణయంతో పౌరసత్వ సవరణ చట్టం, ఆర్టికల్ 370 వంటి కీలక కేసులకు సంబంధించిన విచారణల వంటివాటిని దేశ ప్రజలంతా ప్రత్యక్షంగా వీక్షించారు.

## జానీ మాస్టార్ మంచి వాడు

మొదటిపేజీ తరువాయి

మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక దాడికి పాల్పడ్డారంటూ ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ అరెస్ట్ అయి ప్రస్తుతం జైలులో ఉన్న విషయం తెలిసిందే. జానీ మాస్టర్‌పై వచ్చిన ఆరోపణలపై కొరియోగ్రాఫర్ అని మాస్టర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో అని మాస్టర్ మాట్లాడుతూ... జానీపై కేసు పెట్టడంతో తాను షాక్‌కు గురైనట్లు తెలిపారు. నేషనల్ అవార్డ్ క్యాన్సిల్ అవటం బాధించిందన్నారు. అది తెలుగు టెక్నిషియన్ కి ఇచ్చిన పురస్కారమన్నారు. జానీ తప్పు చేసినట్లు ప్రూవ్ కాలేదని.. తాను జానీ దగ్గర రెండు సంవత్సరాలు వర్క్ చేసినట్లు చెప్పారు. జానీ మంచివారు.. ఎందుకో వారిపై ఆరోపణలు రావటం బాధాకారం..తప్పు జరిగితే శిక్ష పడాలి.. కానీ జానీ నిరపరాధి అని తెలితే ఏంటి..!! లేడి కొరియోగ్రాఫర్‌గా చెబుతున్నా.. ఈ ఫీల్డ్‌లో ఎంతో కష్టపడాలి. కెరీర్‌లో ఎప్పుడు నాకు కాస్టింగ్ కౌచ్ అనేది ఎదురు కాలేదు. విక్టిమ్ కొన్ని రోజుల వరకు జానీని దేవుడు అని చెప్పింది.. విక్టిమ్ జానీ మాస్టర్ వద్ద వర్క్ చేసేటప్పుడు హ్యాపీగా ఉండేది. కానీ సడెన్‌గా ఆరోపణలు చేయటాన్ని ఎలా చూడాలని అన్నారు. 'జానీ నాకు గురువు.. ఆయన ఇలా జైలులో ఉండటం ఏ మాత్రం కరెక్ట్ కాదనిపిస్తోంది.. అమ్మాయి విషయం కాబట్టి సెన్సిటివ్ విషయం
కాబట్టి..ఎవరు మాట్లాడలేకపోతున్నారు? జానీపై ఇండస్ట్రీలోనే కుట్ర పన్నారనే విషయంపై నేను మాట్లాడలేను.. ఏ యూనియన్‌లోనైనా ఇష్యూస్ ఉంటాయి. డాన్సర్ కు హెల్త్ ఇష్యూ వస్తే ఫస్ట్ హెల్ప్ చేసేది జానీ, శేఖర్, భాను మాస్టర్స్. డాన్స్ మాస్టర్స్ యూనియన్ స్టాం÷-రగ్‌గా ఉంటుంది. గతంలో విక్టిమ్‌కు డాన్స్ యూనియన్ కార్డ్ కోసం జానీ మాస్టర్ వైఫ్ గట్టిగా అడిగారు.. విక్టిమ్‌కు కార్డ్ ఇవ్వాలంటే రూల్స్ రెగ్యులేషన్స్ ఫాలో కావాలి.. కానీ జానీ అధ్యక్షుడిగా ఆమె కార్డ్ ఇవ్వకుండా తొక్కి పెట్టారనటం తప్పు. విక్టిమ్ గతంలో నాతో తనకు హీరోయిన్ అవ్వాలని ఉందని చెప్పింది.. ముందు నువ్వు మంచి డాన్సర్ అవ్వమని చెప్పాను. జానీ కేసు జడ్జిమెంట్ కోసం అందరం వెయిటింగ్‌లో ఉన్నాము' అని కొరియోగ్రాఫర్ అని మాస్టర్ చెప్పుకొచ్చారు.

## మాజీ మంత్రి బంధువులపై కేసు

మొదటిపేజీ తరువాయి

మాజీ మంత్రి బంధువులపై మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. తమ ప్రాపర్టీలో మాజీ మంత్రి బంధువులు అక్రమంగా వచ్చి ఉంటున్నారంటూ బాధితుడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మాజీ మంత్రి బంధువులపై మియాపూర్‌లో ట్రెస్‌పాస్, చీటింగ్ కేసు నమోదు అయ్యింది. దండు లచ్చిరాజు అనే వ్యక్తికి మియాపూర్‌లో ఐదు అంతస్థుల ప్రాపర్టీ ఉంది. అయితే మాజీ మంత్రి బంధువులు అక్రమంగా ఆక్రమించుకుని అక్కడే ఉంటున్నారని సదరు బాధితుడు వాపోయాడు. తన్నీరు గౌతం, బోయినిపల్లి వెంకటేశ్వర రావు, గోని రాజకుమార్ గౌడ్, గారపాటి నాగరవి, జంపన ప్రభావతి, తన్నీరు పద్మజారావు తన ప్రాపర్టీని ఆక్రమించారని బాధితుడు దండులచ్చిరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఫాస్మో హాస్పిటాలిటీ సర్వీసెస్ పేరుతో ప్రామిసరీ నోటు తీసుకుని చీటింగ్‌కు పాల్పడ్డారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. బ్లాంక్ చెక్, బ్లాంక్ ప్రామిసరీనోటు తీసుకుని మరీ మాజీ మంత్రి బంధువులు చీటింగ్‌కు పాల్పడ్డారని.. తనకు తెలియకుండానే తన ఇంటిని అమ్మేశారని ఫిర్యాదు చేశారు. జంపన ప్రభావతి మీద లచ్చిరాజు ఆరోపణలు గుప్పించారు. తనకు వ్యతిరేకంగా ఇంజంక్షన్ ఆర్డర్ తెచ్చారని ఆరోపించారు. ఈ విషయంపై 2019 నుంచి లచ్చిరాజు పోరాడుతున్నట్లు తెలుస్తోంది. కేసు నమోదు అయిన వాళ్లు మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్‌రావుగా సమాచారం. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే మూసీపై భారాస విష ప్రచారం: ఎంపీ చామల

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే మూసీపై భారాస విష ప్రచారం చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం కమీషన్లకు అలవాటు పడినవారు అలానే ఆలోచిస్తున్నారని వ్యాఖ్యానించారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

# మహారాష్ట్ర ఎన్నికల వేళ.. చిక్కుల్లో సీఎం కుమారుడు



ముంబయి: అసెంబ్లీ ఎన్నికల తేదీ దగ్గర పడుతోన్న తరుణంలో మహారాష్ట్ర లో రాజకీయాలు వాడీవేడీగా మారాయి. ఈ తరుణంలో సీఎం ఏక్‌నాథ్ శిందే కుమారుడు శ్రీకాంత్ శిందే పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిషేధాజ్ఞలున్నా ఉజ్జయిని మహాకాళి ఆలయంలోని గర్భగుడిలోకి ఆయన్ను అనుమతించడంపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. దాంతో అధికారులు విచారణకు ఆదేశించారు.శ్రీకాంత్ శిందే.. మహారాష్ట్ర థానె జిల్లాలోని కల్యాణ్ లోక్‌సభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన గురువారం సాయంత్రం ఈ ఆలయానికి వెళ్లారు. భార్యతో కలిసి గర్భగుడిలోకి వెళ్లి పూజలుచేశారని ఆలయ వర్గాలు వెల్లడించాయి. దీనికి సంబంధించిన వీడియో వైరల్ అయింది. సుమారు ఏడాది కాలంగా ఆ ఆలయ గర్భగుడిలోకి ప్రవేశంపై నిషేధం ఉండటంతో ఇది కాస్తా విమర్శలకు దారితీసింది. "సామాన్యులు దైవ దర్శనం కోసం గంటల కొద్దీ క్యూలో నిలబడి వేచిచూస్తుంటే.. నిషేధం ఉన్నా వీఐపీలను మాత్రం అనుమతిస్తున్నారు. ఈ వ్యవహారం నిబంధనలకు విరుద్ధం" అని కాంగ్రెస్ స్పందించింది. ఉజ్జయిని జిల్లా కలెక్టర్, ఆలయ కమిటీ ఛైర్మన్ నీరజ్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.." మేం ఎవరినీ గర్భగుడిలోకి అనుమతించలేదు. దీనిపై వెంటనే చర్యలకు ఆదేశించాను" అని వెల్లడించారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎన్నికల వేళ ఈ విమర్శలేవీ పనిచేయవని, హరియాణాలో ఇలాగే తప్పుడు ప్రచారం చేస్తే.. ప్రజలు ఎలాంటి ఫలితాన్ని ఇచ్చారో అంతా చూశామని శ్రీకాంత్ శిందే వ్యాఖ్యానించారు. ఇదిలా ఉంటే... ప్రస్తుతం మహారాష్ట్రలో ఎన్నికల వాతావరణం నెలకొంది. 288 స్థానాలున్న అసెంబ్లీకి నవంబర్ 20న పోలింగ్ జరగనుంది. 23న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. శివసేన, ఎన్సీపీ చీలిక తర్వాత జరుగుతున్న తొలి అసెంబ్లీ ఎన్నికలు కావడంతో దేశవ్యాప్తంగా ఈ రాష్ట్రంపై ఆసక్తి నెలకొంది. అసలైన శివసేన, ఎన్సీపీ ఏవో ప్రజలు తేల్చనున్నారు. మొత్తంగా ఆరు పార్టీలు.. భాజపా, శివసేన, ఎన్సీపీ, శివసేన (ఉద్ధవ్), ఎన్సీపీ (శరద్ చంద్ర పవార్), కాంగ్రెస్‌లకు ఈ ఎన్నికలు అగ్నిపరీక్షే అని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ఇకపై సుప్రీంకోర్టులో అన్ని కేసుల విచారణ.. లైవ్ స్ట్రీమింగ్‌లో..!



సుప్రీంకోర్టు లో జరిగే అన్ని విచారణలు ప్రజలు వీక్షించేలా త్వరలో ఒక యాప్ రానుంది. దానిని తాజాగా ప్రయోగాత్మకంగా పరీక్షించారు.

దిల్లీ: సుప్రీంకోర్టు చరిత్రలో మరో కొత్త అధ్యాయం మొదలు కానుంది. ఇకపై సుప్రీంలో జరిగే అన్ని కేసుల విచారణను లైవ్ స్ట్రీమింగ్ చేసేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందుకోసం రూపొందించిన యాప్‌ను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ క్రమంలో లోటుపాట్లను సవరించి త్వరలో అమలులోకి తీసుకురానున్నారు.సరిగ్గా రెండేళ్ల క్రితం రాజ్యాంగ ధర్మాసనం కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభమైంది. యూట్యూబ్ వేదికగా వాటిని ప్రసారం చేస్తున్నారు. ప్రత్యక్ష ప్రసారంలో తొలి విచారణ 'సేన %జం% సేన' కేసుపై జరిగింది. మహారాష్ట్ర శివసేన పార్టీలో శిందే వర్గం తిరుగుబాటు, ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం కూలిపోవడం వంటి పరిణామాలపై సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. అసలైన శివసేన తమదేనంటూ ఠాక్రే, శిందే వర్గాల మధ్య పోరు నెలకొన్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరిపింది.
కేసుల విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయడానికి అనుకూలంగా సుప్రీంకోర్టు 2018లోనే నిర్ణయం తీసుకున్నప్పటికీ.. ఆచరణలోకి రాలేదు. అయితే, భారత మాజీ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్.వి.రమణ పదవీ విరమణ రోజు.. ఆయన నేతృత్వంలోని ధర్మాసనం కార్యకలాపాలను దేశ ప్రజలంతా వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. సుప్రీంకోర్టు కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయడం అదే తొలిసారి. ఆ తర్వాత రాజ్యాంగ ధర్మాసనం విచారణలను లైవ్ స్ట్రీమింగ్ చేయాలని రెండేళ్ల క్రితం నిర్ణయం తీసుకున్నారు. ఈ చారిత్రక నిర్ణయంతో పౌరసత్వ సవరణ చట్టం, ఆర్టికల్ 370 వంటి కీలక కేసులకు సంబంధించిన విచారణల వంటివాటిని దేశ ప్రజలంతా ప్రత్యక్షంగా వీక్షించారు.

## రెండేళ్ల తర్వాత.. ఆప్ నేత సత్యేందర్ జైన్‌కు బెయిల్



దిల్లీ: ఆప్ సీనియర్ నేత, దిల్లీ ఆరోగ్యశాఖ మాజీ మంత్రి సత్యేందర్ జైన్ (%ూఏవఅఝతీ జీఱఅ%)కు భారీ ఊరట లభించింది. మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన రెండేళ్ల తర్వాత బెయిల్ వచ్చింది. శుక్రవారం దిల్లీ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కోల్‌కతాకు చెందిన ఓ కంపెనీకి సంబంధించి లావాదేవీల విషయంలో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలపై 2022 మే 30న సత్యేందర్ జైన్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. 2015-16 సమయంలో హవాలా నెట్‌వర్క్ ద్వారా జైన్ కంపెనీలకు.. షెల్ కంపెనీల నుంచి సుమారు రూ.4.81 కోట్ల వరకు ముట్టినట్లు ఈడీ దర్యాప్తులో గుర్తించింది. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ అధికారులు.. ఈ హవాలా కేసును దర్యాప్తు చేశారు. ఈ క్రమంలోనే సత్యేందర్‌తో పాటు ఆయన కుటుంబానికి చెందిన రూ.4.81 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసి ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో వైద్య కారణాలతో గత ఏడాది మేలో సుప్రీంకోర్టు ఆయనకు తాత్కాలిక బెయిల్ ఇచ్చింది. అయితే రెగ్యులర్ బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో తిరిగి మళ్లీ తిహాడ్ జైలుకు వెళ్లాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే.. దిల్లీ మద్యం పాలసీ వ్యవహారంలో మనీలాండరింగ్ ఆరోపణలపై ఆప్ నేతలు కేజ్రీవాల్, మనీశ్ సిసోదియా, సంజయ్ సింగ్ వంటి ముఖ్య నేతలు కొన్ని నెలల పాటు జైలులో ఉండగా.. ఇటీవల వారికి ఊరట లభించిన సంగతి తెలిసిందే. దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు గత నెల సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయగా.. దాదాపు ఆరు నెలల తర్వాత ఆయన తిహాడ్ జైలు నుంచి బయటకు వచ్చారు. ఇదే కేసులో 17 నెలల పాటు జైల్లో ఉన్న దిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియాకు కూడా కొద్దినెలల క్రితం బెయిల్ లభించింది. ఈ పరిణామాల నేపథ్యంలో తాజాగా సత్యేందర్ జైన్‌కు బెయిల్ రావడంతో ఆప్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

# గ్రూప్ -4

## ఉద్యోగ అభ్యర్థులు ఆందోళన

మొదటిపేజీ తరువాయి

గ్రూప్ -1 అభ్యర్థుల ఆందోళనతో గాంధీభవన్ వద్ద కాసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని వారిని నచ్చజెప్పేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా.. గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్ అయిన విషయం తెలిసిందే. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. వివిధ కారణాలతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై హైకోర్టులో (ఞ్గ÷జీనిణజీనిజీ ఊతిణర అనీబీసబి) అభ్యర్థులు పలు పిటిషన్‌లు దాఖలు చేశారు. మంగళవారం ఉదయం ఈ పిటిషన్లపై హైకోర్టులో విచారణకు వచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై దాఖలైన రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. గ్రూప్ 1లో తప్పుడు ప్రశ్నలను తొలగించాలని ఒక పిటిషన్ దాఖలవగా.. ప్రిలిమినరీ కీ లో తప్పులు ఉన్నాయని, కీ ని రీ నోటిఫికేషన్ చేయాలని మరో పిటిషన్‌ను అభ్యర్థులు దాఖలు చేశారు. తప్పుడు ప్రశ్నలు తొలగించి మళ్లీ మెరిట్ జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ పిటిషన్లపై ఈరోజు హైకోర్టులో విచారణ జరిగింది. త్వరలో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరగబోతున్నాయని ఈ సమయంలో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే మెయిన్స్ విద్యార్థులు నష్టపోతారని టీజీపీఎస్సీ కోర్టుకు తెలియజేసింది. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు పిటిషన్‌లను కొట్టివేసింది. దీంతో ఈనెల 21 నుంచి గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరుగనున్నాయి. మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు ఈ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలను హెచ్ఎండీఏ పరిధిలో నిర్వహిస్తున్నారు. హాల్‌టికెట్లు పరీక్ష ప్రారంభమయ్యే ఒక రోజు ముందు వరకు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నాయి. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందుగా పరీక్ష హాల్‌లోకి చేరుకోవాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అభ్యర్థులను అనుమతించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత వచ్చే వారిని అనుమతించబోమని స్పష్టంచేశారు. మెయిన్స్‌లో భాగంగా ప్రతి అభ్యర్థి ఆరు పేపర్లకు సంబంధించి పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

## రూ.25వేల కోట్లతో మూసీ ప్రక్షాళన చేయవచ్చు: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

ప్రాజెక్టును రద్దు చేసిందని ఆరోపించారు. తుది దశలో ఎస్టీపీలు, సీనరేజి ప్లాంట్‌లు ఉన్నాయని గుర్తు చేశారు. కేవలం రూ.1100 కోట్లతో నల్గొండకు శుద్ధమైన నీరు ఇవ్వొచ్చని పేర్కొన్నారు.మూసీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిందే భారాస ప్రభుత్వం అని తెలిపారు. కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని ఆరోపించారు. రూ.లక్షన్నర కోట్ల లూటీని తెలంగాణ సమాజం గమనిస్తోందని, దిల్లీకి మూటలు పంపేందుకే మూసీపై సీఎం ప్రేమ ప్రదర్శిస్తున్నారని విమర్శించారు. మూసీ ప్రాంతంలో సర్వే చేయకున్నా.. చేసినట్టు చెప్పారన్నారు. ప్రజలను అబద్ధాలతో మభ్యపెట్టేందుకు సీఎం యత్నించారని ఆరోపించారు.

## 4జి/5జి సేవలతో మార్కెట్లోకి బి.ఎస్.ఎన్.ఎల్

మొదటిపేజీ తరువాయి

### ఎలా పనిచేస్తుంది?

డైరెక్ట్ టు డివైజ్ సాంకేతికతతో సిమ్‌కార్డు లేకుండానే మొబైల్ ఫోన్లు, స్మార్ట్‌వాచ్‌లు, కార్ల యజమానులు కూడా నేరుగా శాటిలైట్ నెట్‌వర్క్‌తో అనుసంధానం కావొచ్చు. పర్సనల్, డివైజ్ కమ్యూనికేషన్‌కు సపోర్ట్ చేసేలా దీనిని డిజైన్ చేశారు. ఎక్కడున్నామన్న దానితో సంబంధం లేకుండా నిరంతర కనెక్టివిటీని ఇది అందిస్తుంది. యూజర్లకు ఇది గొప్ప కవరేజీ ఇవ్వడంతోపాటు నమ్మకమైన కమ్యూనికేషన్ అందిస్తుంది. మరీ ముఖ్యంగా మారుమూల ప్రాంతాలకు గొప్ప ఉపయోగకరంగా ఉంటుంది.

### మొబైల్ టవర్లతో పనిలేదు

శాటిలైట్ కమ్యూనికేషన్‌లో భాగమైన డైరెక్ట్ టు డివైజ్ సేవల్లో ఇక మొబైల్ టవర్లతో పని ఉండదు. ఇంకా చెప్పాలంటే శాటిలైట్ ఫోన్లలా అన్నమాట. స్మార్ట్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఇతర స్మార్ట్ డివైజ్‌లను నేరుగా ఈ టెక్నాలజీ సాయంతో అంతరాయం లేని కాల్స్ మాట్లాడుకోవచ్చు. ట్రయల్స్‌లో భాగంగా 36 వేల కిలోమీటర్ల దూరంలోని ఉపగ్రహాన్ని ఉపయోగించి దిగ్విజయంగా ఫోన్ కాల్ చేయడం జరిగింది.బి.ఎస్.ఎన్.ఎల్ ఈ సాంకేతికత తో అంతరాయం లేని సేవలతో ప్రైవేటు రంగ ఆపరేటర్ల మార్కెట్ షేర్ ను కొల్లగొట్టే ప్రయత్నం సఫలీకృతం కావాలని అందరూ ఆశిస్తున్నారు.

## బాల్య వివాహాల కట్టడికి సుప్రీం మార్గదర్శకాలు

బాల్య వివాహాల కట్టడికి సర్వోన్నత న్యాయస్థానం మార్గదర్శకాలను జారీ చేసింది. పర్సనల్ లాతో సంబంధం లేకుండా బాల్య వివాహాల నిరోధక చట్టాన్ని అమలుచేయాలని సూచించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఉత్తర్వుల్లో పేర్కొంది. బాల్య వివాహాల నిరోధక చట్టాన్ని పర్సనల్ లాతో తగ్గించవద్దని వెల్లడించింది. అలాగే ఇలాంటి వివాహాలతో మైనర్లకు వారి జీవితాన్ని ఎంచుకొనే స్వేచ్ఛను ఉల్లంఘించడమేనని వ్యాఖ్యానించింది. బాల్యవివాహాల నిరోధం, మైనర్ల రక్షణపై అధికారులు దృష్టిసారించాలని, చివరి ప్రయత్నంగా నిందితులకు జరిమానా విధించాలని తెలిపింది. 'బాల్యవివాహాలను నివారించాలనే వ్యూహాలు వివిధ వర్గాలకు అనుగుణంగా ఉండాలి. బహుళ రంగాల మధ్య సమన్వయం ఉన్నప్పుడే చట్టం విజయవంతం అవుతుంది. పోలీసులు, దర్యాప్తు అధికారులకు దీనిపై శిక్షణ సామర్థ్యాన్ని పెంచాలి.

## పట్టణ సిఐని సత్కరించిన కాంగ్రెస్ నాయకులు



**కరపత్రం న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 18**
బాన్సువాడ పట్టణ సీఐగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన మండల అశోక్ ను శుక్రవారం కోనాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకటరమణారావు దేశ్ముఖ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అన్నాజీపేట్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్, బానుగౌడ్, సంజీవులు, సాయిలు, రాము తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు అందజేసిన పోచారం, కాసుల





**కరపత్రం బాన్సువాడ అక్టోబర్ 18**
బాన్సువాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం వేల్పూర్ మండలంలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన 40 మంది డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు రాష్ట్ర వ్యవసాయ సలహాదారు కోచరం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ తో కలిసి ఇండ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి, తహసిల్దార్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, మండల పార్టీ అధ్యక్షుడు బోయిని శంకర్, సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి,మాజీ ఎంపీపీ తిలకేశ్వరి రఘు, యమ రాములు,మియాపురం శశికాంత్, హకీమ్, మొహిన్, నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి...

## కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్

**- రైతులను ఆదుకోవడమే మా లక్ష్యం.. కార్పొరేషన్ చైర్మన్ కాసుల**

**కరపత్రం బాన్సువాడ అక్టోబర్ 18**





రాష్ట్రంలోనే వరి ధాన్యాన్ని ఎక్కువ పండించే ప్రాంతం బాన్సువాడ నియోజకవర్గంమని, రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకుండా ఉండేందుకు నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వేగంగా ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు అన్నారు. శుక్రవారం బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామంలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం రైతాంగం పైనే ఆధారపడి ఉంటుందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పోచారం శ్రీనివాస్ రెడ్డి పంటలను ముందుగానే వేసుకోవాలని సూచనతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరి కోతలు ముందుగానే ప్రారంభమయ్యాయన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సంగ్రామ్ నాయక్, కార్యదర్శి సురేందర్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు నార్ల సురేష్ గుప్తా,నర్సింలు, సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,మాజీ సొసైటీ చైర్మన్ పిట్ల శ్రీధర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్ గౌడ్, నాయకులు పర్వారెడ్డి, విట్టల్ రెడ్డి, వెంక గౌడ్,మంద శ్రీనివాస్, పుట్టి లక్ష్మణ్ ,భరత్, సొసైటీ డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లాలో తగ్గని విష జ్వరాలు

**కరపత్రం ప్రతినిధి కోరుట్ల నియోజక వర్గం..**
తెలంగాణలో డెంగ్యూ, చికెన్ గున్యా, విష జ్వరాలు గత కొద్ది నెలలుగా పట్టి పీడిస్తున్నాయి.
గత ఆగస్టు సెప్టెంబర్ నెలలో తెలంగాణా వ్యాప్తంగా 2.65 లక్షల జ్వరం కేసులు నమోదయ్యాయి.
గత ఏడాది మాదిరిగానే ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో కురిసిన వర్షాల సాంద్రత పెరగడం వల్ల సీజనల్ వ్యాధులు విజృంభించాయని ఆరోగ్య శాఖ గణాంకాలు తెలియజేస్తున్నాయి.

### డెంగ్యూ

జనవరి 1 నుండి ఆగస్టు 25, 2024 వరకు, మొత్తం ధృవీకరించబడిన డెంగ్యూ కేసుల సంఖ్య 5,372. ఆరోగ్య అధికారులు 81,932 నమూనాలను పరీక్షిస్తే, పాజిటివిటీ రేటు 6.5% గా ధ్రువీకరించబడింది.

హైదరాబాద్ (1,852), సూర్యాపేట (471), మేడ్చల్



మల్కాజిగిరి (426), ఖమ్మం (375), నల్గొండ (315), నిజామాబాద్ (286), రంగారెడ్డి (232), జగిత్యాల (185), సంగారెడ్డి (160) 10 హై రిస్క్ జిల్లాలు. ) మరియు వరంగల్ (110).

### చికున్‌గున్యా

జనవరి 1 నుండి ఆగస్టు 25, 2024 వరకు, మొత్తం చికున్‌గున్యా కేసుల సంఖ్య 152. పరీక్షించిన 2,673 నమూనాలలో తేలిన రేటు 5%.
హైదరాబాద్ (61), వనపర్తి (17), మహబూబ్‌నగర్ (19) జిల్లాల్లో అత్యధికంగా చికున్‌గున్యా కేసులు నమోదయ్యాయి.
జగిత్యాల జిల్లా కోరుట్లలో డెంగ్యూ చికెన్ గున్యాతో పాటు విష జ్వరాలు, దగ్గు పడిశం తో జనం తల్లడిల్లుతున్నారు.
ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులు జ్వర పీడితులతో కిక్కిరిసి పోతున్నాయి.
ఈ విష జ్వారాల నుండి ఉపశమనం కొరకు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

# నిజామాబాద్ లో ఎగిరే వారధి ఆనందమెప్పుడు?

**సాయికృష్ణ కటుకం, కరపత్రం ప్రతినిధి నిజామాబాద్.**

మహారాష్ట్ర నుండి తెలంగాణకు వచ్చే వారికి నిజామాబాద్ ముఖ ద్వారం.పంటలకు వ్యాపారానికి విద్యారంగానికి నిజామాబాద్ ప్రముఖ కేంద్రం.నిజామాబాద్ నుండి హైద్రాబాద్ కు,హైద్రాబాద్ నుండి నిజామాబాద్ కు రోజూ వేల వాహనాలు వస్తూ పోతుంటాయి.నిజామాబాద్ బయట ఉన్న రైల్వే లైన్ వల్ల ట్రాఫిక్ నిలిచిపోయి ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని,ఈ సమస్యకు పరిష్కారంగా రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని ప్రభుత్వం సంకల్పించింది.కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడిగా 100 కోట్ల రూపాయల అంచనాతో 2 సం. ల క్రితం నిర్మాణం ప్రారంభమయ్యింది.కాంట్రాక్ట్ సంస్థ నత్త నడకతో




పనులు జరుపుతున్నదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ నత్త నడక పనుల వల్ల, వర్షాల వల్ల అడుగడుగున గుంతలు ఏర్పడి వాహనదారులకు ప్రయాణీకులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి.ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తికాక, ఎప్పుడు పూర్తి అవుతాయో తెలవక జనం అసహనానికి లోనవుతున్నారు.గత మే నెలలో పనులు పూర్తిచేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ బ్రిడ్జి పూర్తి కాలేదని ఆర్ అండ్ బి అధికారులు అంటున్నారు.ఫౌండేషన్ డీవియేషన్,కాజ్ వేల నిర్మాణం వల్ల, వర్షాల వల్ల కాంట్రాక్టర్ కు కాల పరిమితిని పెంచామని వచ్చే మే 2025 కల్లా బ్రిడ్జి అందుబాటులోకి వస్తుందని అధికారులు అంటున్నారు.
ప్రధాన రహదారిలో బ్రిడ్జి పూర్తి చేసేలా పక్కనే ఉన్న సాయిబాబా నే చూసుకోవాలని, ఈ నిర్మాణ పనులు పూర్తి చేయించాలని ప్రజలు నిట్టూరుస్తూ బాబా పై భారం వేసారు.

# రైతులు పంటలను అధిక దిగుబడి వచ్చేందుకు కృషి చేయాలి....





**కరపత్రం బాన్సువాడ అక్టోబర్ 18**
రైతులు అప్పు చేసేందుకు బ్యాంకుల చుట్టూ తిరగకుండా ఉండేందుకు ఎకరంలో పండించే పంటలను అధిక దిగుబడి వచ్చేందుకు రైతులు కష్టపడి పని చేసినట్లయితే బ్యాంకుల చుట్టూ తిరగకుండా ఉంటామని రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాన్సువాడ మండలంలోని బోర్లం గ్రామంలో సొసైటీ పరిధిలో ఏర్పాటుచేసిన ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు ప్రణాళికబద్ధంగా కష్టపడి పని చేసినట్లయితే ఎకరానికి 50 బస్తాలు వరి ధాన్యాన్ని పండించడం వల్ల ఆర్థికంగా వృద్ధి సాధించిన వారవుతారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతాంగం సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తున్నారని, రైతులు సేంద్రియ పద్ధతిలో పంటలను పండించి అధిక లాభాలను పొందాలన్నారు. ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ధర దళారులకు ధాన్యాన్ని అమ్మి రైతులు మోసపోవద్దన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వరప్రసాద్, సొసైటీ చైర్మన్ సంగ్రామ్ నాయక్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, ఎంఈఓ నాగేశ్వరరావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు నార్ల సురేష్ గుప్తా, నర్సింలు, మాజీ సొసైటీ చైర్మన్ పిట్ల శ్రీధర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సతీష్ గౌడ్, ఏఈఓ రాణి,పర్వా రెడ్డి, నారాయణరెడ్డి, విట్టల్ రెడ్డి,మంద శ్రీనివాస్, పుట్టి సాయిలు, భరత్, సొసైటీ డైరెక్టర్లు, రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిక ఉడిపి హోటల్ ను ప్రారంభించిన పోచారం, కాసుల






**- రుచి నాణ్యత గల ఆహార పదార్థాలను అందించాలి... పోచారం**

**కరపత్రం బాన్సువాడ అక్టోబర్ 18**
బాన్సువాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన జ్యోతిక ఉడిపి హోటల్ వ్యాపారాన్ని శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ఆహార ప్రియులకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించేందుకు ఏర్పాటు చేసిన ఉడిపి హోటల్ నిర్వాహకుడు శ్రీనివాస్ రెడ్డిని వారు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు అంజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, సుధాకర్, కౌన్సిలర్లు బాడీ శ్రీనివాస్, నార్ల నందకిషోర్ గుప్తా, మోతిలాల్,కిరణ్,హకీమ్, బోడా




భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి,తుల శ్రీనివాస్,శివ,హోటల్ నిర్వాహకులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నాకెలాంటి విచారం లేదు.. లీడ్ రోల్ చేయాలనుంది: మలైకా

ఎలాంటి విచారం లేకుండా జీవిస్తున్నానని బాలీవుడ్ నటి మలైకా అరోరా అన్నారు. తాజాగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడారు. "ఇప్పటి వరకూ నేను ఏ విషయంలోనూ పశ్చాత్తాపం చెందలేదు. తప్పులు చేస్తూ.. కొత్త అంశాలు నేర్చుకుంటున్నా. వ్యక్తిగతంగా, వృత్తిపరంగా నేనిప్పుడు ఇలా ఉన్నానంటే నేను తీసుకున్న నిర్ణయాలే కారణం" అని పేర్కొన్నారు. గత కొంతకాలంగా నటుడు అర్జున్ కపూర్ తో రిలేషన్‌షిప్‌లో ఉన్న ఆమె ఇటీవల విడిపోయారని బాలీవుడ్‌లో వార్తలొచ్చాయి. ఆ బ్రేకప్‌ను ఉద్దేశించే మలైకా ఇలా మాట్లాడారంటూ నెట్టింట చర్చ సాగుతోంది.సినిమాల గురించి మలైకా మాట్లాడుతూ.. "చాలా సినిమాల్లో నేను అతిథి పాత్రల్లో, ప్రత్యేక గీతాల్లో నటించా. ప్రధాన పాత్రధారిగా ఓ సినిమా చేయాలనుంది" అని మనసులో మాట బయటపెట్టారు. ప్రస్తుతం ఫుడ్ బిజినెస్‌పై దృష్టి సారించానన్నారు. మరిన్ని విహారయాత్రలు చేయాలనుందని తెలిపారు. 'అతిథి'లోని రాత్రైనా నాకు ఓకే, 'గబ్బర్‌సింగ్'లోని 'కెవ్వు కేక' వంటి పాటల్లో నటించి, తెలుగు ప్రేక్షకులను అలరించారు మలైకా.

# ఇండస్ట్రీకి వచ్చి 20 ఏళ్లు దాటినా..
## ఆ విషయంలో విఫలమయ్యాను: రానా



తాను ఇండస్ట్రీకి వచ్చి 20 ఏళ్లు గడిచినా ప్రేక్షకులకు ఎలాంటి చిత్రాలు నచ్చుతాయో తెలుసుకోవడంలో విఫలమైనట్లు రానా అన్నారు. నటుడిగానే కాకుండా నిర్మాతగాను వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరిస్తుంటారు రానా. కేన్స్ చలన చిత్రోత్సవంలో చరిత్ర సృష్టించిన 'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్' ఇండియా డిస్ట్రిబ్యూషన్ హక్కులను రానా సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ చిత్రం మరో ఘనత సాధించింది. ఎంతో ప్రతిష్టాత్మకమైన 'ఆసియా పసిఫిక్ స్క్రీన్' పురస్కారాల్లో ఐదు నామినేషన్లు దక్కించుకుంది. నవంబర్ 30న ఆస్ట్రేలియాలో ఈ పురస్కారాల వేడుక జరగనుంది. ఈసందర్భంగా రానా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు."నేను ఇండస్ట్రీకి వచ్చి 20 ఏళ్లు గడిచాయి. ఇప్పటికీ ప్రేక్షకులు ఎలాంటి చిత్రాలను ఇష్టపడతారో తెలుసుకోవడంలో విఫలమవుతున్నాను. పెద్ద హీరోల చిత్రాలే కాదు.. కథ, భావోద్వేగంతో నిండిన ప్రతీ చిత్రమూ ప్రత్యేకతను చాటుకుంటుందని అర్థమైంది. 2004లో వచ్చిన 'బొమ్మలాట' అనే యానిమేషన్ చిత్రానికి నేను నిర్మాతగా వ్యవహరించాను. దానికి జాతీయఅవార్డు వచ్చింది. ఆ సినిమా థియేటర్లో విడుదల కాలేదు. దాని విడుదల కోసం మేం థియేటర్లు వెతుక్కోవాల్సి వచ్చింది. ప్రపంచంలోని ఇతర ప్రాంతాల్లో లాగా ఇక్కడ చిత్ర నిర్మాతలకు గ్రాంట్లు ఉండవు. సినిమా బాగుంటే ప్రేక్షకులు కచ్చితంగా హిట్ చేస్తారు" అని రానా అన్నారు.ఇక 'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్' చిత్రం విషయానికొస్తే.. పాయల్ కపాడియా రూపొందించిన ఈ సినిమా 'ఆసియా పసిఫిక్ స్క్రీన్' పురస్కారాల్లో ఐదు నామినేషన్లు దక్కించుకొని టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. ఉత్తమ చిత్రం, దర్శకుడు, స్క్రీన్‌ప్లే, ఛాయాగ్రాహకుడు, నటన.. ఇలా ఐదు విభాగాల్లో నామినేషన్లను సొంతం చేసుకుంది. ముంబయి నర్సింగ్‌హోమ్‌లో పనిచేసే ఇద్దరు నర్సుల కథ నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం ఇప్పటికే పలు చిత్రోత్సవాల్లో ప్రదర్శితమై విమర్శకుల ప్రశంసలు అందుకుంది.

# మహేష్-రాజమౌళి మూవీ..
## రెండు భాగాలుగా హై-వోల్టేజ్ యాక్షన్ అడ్వెంచర్!



టాలీవుడ్ సినీ చరిత్రలో అపజయం లేని డైరెక్టర్ గా చెరగని ముద్ర వేశారు దర్శక ధీరుడు రాజమౌళి . టాలీవుడ్ లో కలల రాజకుమారుడిగా..మోస్ట్ స్టైలిష్ హీరోగా మహేష్ బాబు తనదైన మూవీస్ తో ఇండస్ట్రీలో సత్తా చాటుతున్నారు. ఇక వీరిద్దరి కాంబినేషన్ లో మూవీ వస్తోందని అనౌన్స్ చేసిన దగ్గర నుంచి..ఫ్యాన్స్ అప్డేట్స్ విషయంలో ఆగలేకపోతున్నారు. ఇలాంటి సమయంలో తరుచూ ఏదో ఒక న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తాజాగా ఈ హై-వోల్టేజ్ యాక్షన్ అండ్ అడ్వెంచరస్ ఎంటర్టైనర్ గా రానున్న ఈ సినిమాను రెండు భాగాలుగా తెరకెక్కించే ప్లాన్ లో ఉన్నాడట డైరెక్టర్ రాజమౌళి. ఈ యాక్షన్ అడ్వెంచర్ జానర్‌లో సీక్వెల్స్ వస్తాయని కూడా చెబుతున్నారు. అంటే, 'ఇండియానా జోన్స్' మాదిరిగా ఒకదాని తర్వాత ఒకటి వస్తాయనే న్యూస్ వినిపిస్తోంది.ఆల్రెడీ , హీరో మహేశ్ కు రాజమౌళి ముందుగానే చెప్పేసాడని, అందుకు గాను మహేశ్ 5 సంవత్సరాలు డేట్స్ కూడా ఇచ్చేసాడని టాక్ నడుస్తోంది. దీన్ని బట్టి చూస్తే.. దాదాపు మహేష్‌తో వేరే డైరెక్టర్ సినిమా చేయాలంటే లేదన్న ఓ 6 నుంచి 7 ఏళ్ల టైం పట్టె ఛాన్స్ ఉందని సినీ వర్గాల సమాచారం.ప్రస్తుతం ఇందుకు సంబంధించిన న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే, ఇప్పటివరకు మేకర్స్ నుంచి ఎటువంటి క్లారిటీ రాలేదని గుర్తించుకోవాలి.ఇకపోతే.. ఈ సినిమా కోసం మహేష్ తన మేకోవర్‌ను చాలా స్టైలిష్‌గా మార్చుకున్నాడు. ప్రస్తుతం లాంగ్ హెయిర్‌తో కనిపిస్తున్న మహేష్.. మీసాలు పెంచి, గడ్డంతో ఫిట్‌గా ఉన్నాడు. ఇప్పటికే మహేష్ కి సంబంధించిన కొత్త లుక్ ఫొటోస్ వైరల్ అవ్వగా ఆడియాన్స్ ను తెగ ఆకట్టుకున్నాయి. మరోవైపు ఈ మూవీ షూట్ జనవరి నుంచి స్టార్ట్ కానుందని రచయిత విజయేంద్రప్రసాద్ ఇటీవల చెప్పారు. ఈ కథ రాయడానికి దాదాపు రెండేళ్లు టైమ్ పట్టిందన్నారు.భారీ అంచనాలతో వస్తోన్న ఈ మూవీని నిర్మాత కె.ఎల్. నారాయణ రూ.1000 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నట్లు సమాచారం. అందుకు తగ్గట్టుగానే హాలీవుడ్ టెక్నీషియన్స్‌ను ఇందులో భాగం చేయబోతున్నట్లు తెలుస్తోంది.

# ఆదర్శవంతమైన భాగస్వామిలో
## ఈ లక్షణాలు ఉండాలి



సోషల్ మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గా ఉంటారు నటి శ్రుతిహాసన్. తన సినిమా అప్‌డేట్‌లతో పాటు వ్యక్తిగత విషయాలను పంచుకుంటుంటారు. సోషల్ మీడియాతో పాటు వరుస ఇంటర్వ్యూల్లోనూ సందడి చేస్తుంటారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో తనకు కాబోయే భర్త ఎలా ఉండాలో చెప్పారు. ఆదర్శవంతమైన భాగస్వామి తన పార్ట్‌నర్‌తో సరదాగా ఉండాలన్నారు. ఎప్పుడూ జోక్స్ వేసి నవ్వించాలన్నారు. స ృజనాత్మకంగా ఉండాలని ఇతరుల్లో స్ఫూర్తినింపే ఆలోచనలు కలిగిఉండాలన్నారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి.ఇటీవల శ్రుతి తన బాయ్‌ఫ్రెండ్‌కు బ్రేకప్ చెప్పిన విషయం తెలిసిందే. 'మీరు సింగిలా.. రిలేషన్‌లో ఉన్నారా' అని ఓ నెటిజన్ అడగ్గా.. దానికి శ్రుతి సమాధానమిచ్చారు. 'నాకు ఈతరహా ప్రశ్నలు నచ్చవు. కానీ, చెబుతున్నాను. ఇప్పుడు నేను సింగిలే. రిలేషన్ కోసం ఎదురుచూస్తున్నా. ప్రస్తుతానికి పనిలో మునిగిపోయాను. జీవితాన్ని ఎంజాయ్ చేస్తున్నా' అని తెలిపారు. దిల్లీకి చెందిన ప్రముఖ డూడుల్ ఆర్టిస్ట్ శాంతను హజారికతో శ్రుతి హాసన్ ప్రేమలో ఉన్నట్లు నాలుగేళ్ల క్రితం ప్రకటించారు. ఇటీవల ఆయనతో బ్రేకప్ విషయాన్ని ధ్రువీకరిస్తూ పోస్ట్ పెట్టారు "ఇదొక క్రేజీ ప్రయాణం. ఇందులో నాగురించి నేను ఎన్నో విషయాలు తెలుసుకున్నా. ఇతరుల గురించీ అర్థం చేసుకున్నా" అని పేర్కొన్నారు.ఇక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం శ్రుతి 'డకాయిట్'లో నటిస్తున్నారు. అడివిశేష్ హీరోగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. అలాగే రజనీకాంత్ హీరోగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రానున్న 'కూలీ'లోనూ నటిస్తున్నారు. అలాగే సూపర్‌హిట్ చిత్రం 'సలార్'కు కొనసాగింపుగా రానున్న 'సలార్ శౌర్యంగపర్వం'లో నటించనున్నారు. త్వరలో ఇది పట్టాలెక్కనుంది.

# 'రోలెక్స్'.. అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చిన సూర్య



కమల్ హాసన్ హీరోగా లోకేశ్ కనగరాజ్ తెరకెక్కించిన చిత్రం 'విక్రమ్' 2022లో విడుదలైన ఈ చిత్రంలో సూర్య పోషించిన 'రోలెక్స్' పాత్రకు ప్రత్యేకమైన ఫ్యాన్‌బేస్ ఉన్న విషయం తెలిసిందే. మాదకద్రవ్యాల గ్యాంగ్‌లీడర్‌గా సినిమా క్లైమాక్స్‌లో ఆయన పండించిన విలనిజం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. రోలెక్స్ పాత్రను ఆధారంగా చేసుకొని ఒక పూర్తిస్థాయి సినిమాను తెరకెక్కిస్తానని లోకేశ్ ఇప్పటికే ప్రకటించారు. ఈనేపథ్యంలోనే 'కంగువా' ప్రమోషన్స్‌లో 'రోలెక్స్' మూవీ గురించి సూర్య ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతంలో తాను నటించిన ఓ సినిమాతో దీనికి సంబంధం ఉంటుందన్నారు. "1986లో విడుదలైన 'విక్రమ్'తో 2022లో వచ్చిన 'విక్రమ్'కు ఏవిధంగా లింక్ ఉందో అదేవిధంగా 'రోలెక్స్'కూ నేను నటించిన ఒక సినిమాతో కనెక్షన్ ఉంటుంది" అని తెలిపారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. ఆ సినిమా ఏమై ఉంటుందా? అని 'ఎక్స్' వేదికగా పలువురు నెటిజన్లు చర్చించుకుంటున్నారు.సూర్య నటించిన తాజా చిత్రం 'కంగువా'. శివ దర్శకుడు. స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించాయి. ఇందులో సూర్య మూడు విభిన్న లుక్స్‌లో కనిపించనున్నారని సమాచారం. దిశాపటానీ కథానాయిక. బాబీ దేవోల్ కీలకపాత్ర పోషించారు. పీరియాడిక్ యాక్షన్ జానర్‌లో ఇప్పటివరకు తెరపైకి రాని ఓ కొత్త కాన్సెప్ట్‌లో దీనిని చిత్రీకరించినట్లు ఇప్పటికే చిత్రబృందం వెల్లడించింది. నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దాదాపు రూ.2000 కోట్లు వసూలుచేస్తుందని నిర్మాత ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ముంబయిలో వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు సూర్య. సినిమా విశేషాలు, కొత్త ప్రాజెక్ట్ వివరాలు వెల్లడించారు. ఇందులో భాగంగానే 'రోలెక్స్' గురించి మాట్లాడారు.లోకేశ్ కనగరాజ్ ప్రస్తుతం 'కూలీ' పనుల్లో బిజీగా ఉన్నారు. రజనీకాంత్ హీరోగా ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమా తర్వాత తాను (లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్) ఎల్‌సీయూ హీరోలందరితో కలిసి అదిరిపోయే మూవీ చేయాలనుకుంటున్నానని ఇటీవల చెప్పారు. "విక్రమ్'ని అదుతేంగా పూర్తి చేసేందుకు 'రోలెక్స్' సీన్స్ క్రియేట్ చేశా. ఆ పాత్రకు వచ్చిన క్రేజ్ ద ృష్టిలోఉంచుకొని 'రోలెక్స్'పై ఒక స్టాండలోన్ మూవీ చేయాలనుకుంటున్నా. 'కూలీ' పూర్తి చేసిన తర్వాత, LCU లోని హీరోలందరితో పీక్ ఎల్‌సీయూ మూవీ చేయనున్నా" అని తెలిపారు